క్లుప్తంగా

భూమిపూజ



కన్నాయిగూడెం: మండలంలోని చింతగూడెంలో రాముడి ఆలయ నిర్మాణానికి సర్పంచ్ దుర్గం నారాయణ గ్రామస్తులతో కలిసి సోమవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో గుడి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. తన వంతుగా రూ.50,000 విరాళంగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగ కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ నర్సింహులు గ్రామస్తులు పాల్గొన్నారు.

చెరువుల పండుగపై నేడు సమావేశం

వాజేడు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న నిర్వహించే ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంపై నేడు(మంగళవారం) మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో నీటిపారుదలశాఖ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ శ్రీకాంత్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఊరూరా చెరువుల పండుగను విజయవంతం చేసేందుకు ప్రణాళికలను రూపొందించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు హాజరు కావాలని కోరారు.

ధనలక్ష్మి మృతి తీరనిలోటు



ఏటూరునాగారం: మండలంలోని కొండాయి ఎంపీటీసీ సభ్యురాలు ధనలక్ష్మి మరణం తీరనిలోటని ఎంపీపీ అంతటి విజయ అన్నారు. ములుగులో నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు కలసి వెళ్దాం అని ఫోన్‌లో చెప్పిన కొద్ది సమయంలో మరణ వార్తా వినిపించడం దిగ్భ్రాంతిలోకి నెట్టిందని కన్నీరు పెట్టారు. అనంతరం ధనలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీటీసీలు కోట నర్సింహులు, జాడి లక్ష్మీనారాయణ, భరత్, స్వప్న, చంద్రబాబు, సుమలత, శ్రీలత ఉన్నారు.

పరామర్శ



చిట్యాల: మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన దాసారపు యోహాన్ తండ్రి భూషణం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని యోహాన్ స్నేహితులు పరామర్శించి రూ.19వేల నాలుగు వందలు నగదును సోమవారం అందించారు. అనంతరం మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు మూడెత్తుల మహేందర్, బుర్ర అనిల్, డీజే ప్రభు, బండి సురేష్, కల్వచర్ల కిషోర్, పోలవేన కుమార్, నేపాలి రాకేష్, నోముల వేణు, గురుకుంట్ల కిరణ్, రేణుకుంట్ల రాము పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: గిరిజన గురుకుల బాలుర, బాలికల కళాశాలల్లో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకులం రిజినల్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఏఅండ్‌టీ, ఐఅండ్‌ఎం, ఫిజియో తెరపీ, వోకేషనల్ కోర్సులలో సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బాలురు, బాలికలు ఆన్‌లైన్ ద్వారా రూ.వంద చెల్లించి ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

చిట్యాల: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై షాఖాన్ అన్నారు. సోమవారం మండలంలోని అందుకుతండా గ్రామంలో గుడుంబా, గంజాయి మత్తు పానియాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా గుడుంబా, గంజాయి విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ సిబ్బంది లాల్‌సింగ్, అస్లాం జానీ, తదితరులు ఉన్నారు.

గుడిసె దగ్ధం

మహాముత్తారం: మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన జాటోత్ కల్యాబాయి పూరి గుడిసె సోమవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. గమనించిన గ్రామస్తులు కరెంటు మోటార్ల ద్వారా నీళ్లను గుడిసెపై చల్లడంతో భారీ ప్రమాదం తప్పింది.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఏటూరునాగారంలో ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు, ఎఫ్‌డీఓ



కన్నాయిగూడెం: పోలీస్‌స్టేషన్‌లో మొక్క నాటుతున్న దాస్



ములుగు రూరల్: మొక్క నాటుతున్న జగదీశ్వర్



మేడారంలో చెత్త సేకరించిన అటవీశాఖ సిబ్బంది

ఏటూరునాగారం: పర్యావరణ సంరక్షణ అందరి బాధ్యతని ఎఫ్‌డీఓ అనూజ్ అగర్వాల్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏటూరునాగారం అభయారణ్యం సిబ్బంది, ఏటూరునాగారం నార్త్, సౌత్, రేంజ్ అధికారులు, సిబ్బందితో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అటవీ ప్రాంతంలోని వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీఓ మాట్లాడుతూ.. అడవిలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేయొద్దన్నారు. వన్యప్రాణులను వేటాడడం, చెట్లను నరకడం చట్టప్రకారం నేరమన్నారు. ప్రకృతితో పెనువేసుకొని ఉన్న అడవిని కాపాడుకోవాలన్నారు. రేంజ్ అధికారులు బాలరాజు, నరేందర్, అటవీశాఖ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: అటవీ సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని బెటాలియన్ ఏ/39 సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఇన్‌స్పెక్టర్ విపిన్ దాస్ అన్నారు. మండల పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన సోమవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలను నాటి మాట్లాడారు. మొక్కల పెంపకంతోనే స్వచ్ఛమైన గాలి, సంమృద్ధిగా వర్షాలు, వన్య ప్రాణుల మనుగడ ఉంటుందన్నారు. నాటిన మొక్కలను ప్రతిఒక్కరూ సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ లాల్ ముని, సీఆర్‌పీఎఫ్ పాల్గొన్నారు.

ములుగు రూరల్: మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని ములుగు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్ అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆస్పత్రి ఆవరణలో ఔషధి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలను విరివిగా నాటడం ద్వారా సకాలంలో వర్షాలు పడి జీవావరణం సమతుల్యంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి పుట్టిన రోజున మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రఘు, ప్రవీణ్, సుజిత్, వినయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ మేరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని వైల్డ్‌లైఫ్ రేంజ్ అధికారి శౌకత్ హుస్సేన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మేడారంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి మనకు అందించిన వరం పర్యావరణమని దాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం మేడారం పరిసర ప్రాంతాల్లో భక్తులు పడేసిన చెత్తా, చెదారాన్ని తొలగించారు. అంతకు ముందు మండల కేంద్రంలో జాతీయ రహదారి పై రేంజ్ అధికారి సత్యం సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి లింగం, తాడ్వాయి, బీట్ అధికారులు పాల్గొన్నారు.

పర్మనెంట్ చేయాలని వినతి



వినతి పత్రాన్ని అందజేస్తున్న ఉద్యోగులు

ఏటూరునాగారం: షెడ్యూల్ కులాలు, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమశాఖ (ఆశ్రమ)పాఠశాలల్లో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు జాడి విజయలక్ష్మి కోరారు. సోమవారం మండలంలోని ఐటీడీఏ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ పోషంకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఎన్నో ఏండ్ల నుంచి హాస్టల్‌లో వంటలు చేస్తున్నామని, తమ బతుకులు మాత్రం మారడం లేదన్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. సౌజన్య, ఎల్లయ్య, మేడిచర్ల రమేష్, భాగ్య, పార్వతి, భద్రయ్య పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



పూజలో పాల్గొన్న సత్యనారాయణరావు

చిట్యాల: మండలంలోని పాశిగడ్డతండాలో మూడు రోజులుగా బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు వేర్వేరుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుఖంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఒక్కొక్కరు రూ.25వేల చొప్పున విరాళంగా ఉత్సవ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్య రజిత హరిభూషన్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, నాయకులు, కాంగ్రెస్ నాయకులు లావుడ్య రవీందర్, భద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి



వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

కన్నాయిగూడెం: మండలంలోని చింతగూడెం గ్రామంలో గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్, పైపులు లీకేజీ అయ్యి నెలలు గడుస్తున్న అధికారులు మరమ్మతులు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆగ్రహిస్తున్నారు. లీకేజీతో నీరు వృథాగా పోతుందని, రోడ్డు బురదమయంగా మారడంతో కాలినడక సైతం ఇబ్బందవుతుందని తెలిపారు. ప్రతీ ఇంటికీ సురక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిన మిషన్ భగీరథ పథకం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోతుందని వాపోయారు. సంబంధిత ఏఈకి విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు. వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు



బుట్టాయిగూడెంలో ఉన్న జీలుగ విత్తనాలు

కన్నాయిగూడెం: మండలంలోని రైతులకు సబ్సిడీలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఓ జైసింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు ఆగ్రోస్ సేవా కేంద్రాలతో పాటు గుర్రేవుల, బుట్టాయిగూడెంలో గల రైతు ఆగ్రోస్ కేంద్రాలల్లో ఈ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పంటసాగుకు ముందు సేంద్రియ ఎరువును తయారు చేసే జీలగ విత్తనాలను పంట పొలాల్లో చల్లితే మంచి దిగుబడి వస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్‌లతో మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

బస్సు సర్వీస్ పునరుద్ధరించాలని ధర్నా



ధర్నా చేస్తున్న ఏజెన్సీ గ్రామాల ప్రజలు

ములుగు రూరల్: ములుగు నుంచి అంకన్నగూడెంనకు బస్సు సర్వీస్‌లను పునరుద్ధరించాలని సీపీఎం నాయకుడు గుండబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రాయినిగూడెం బస్టాండ్ సెంటర్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. 20 రోజుల నుంచి ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో ప్రైవేటు వాహనాలలో ప్రయాణించవలసి వస్తుందని తెలిపారు. గతంలో మాదిరిగా ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండమీది వెంకటేశ్వర్లు, నవీన్, ప్రశాంత్, విక్రమ్, సాంబయ్య, వెంకటేశ్వర్లు, నగేష్, స్వామి, కొమ్మక్క, నర్సక్క, పద్మ , సరోజ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు సిగ్గుచేటు



చిట్యాల: విద్యుత్ తీగలను పరిశీలిస్తున్న గండ్ర

చిట్యాల: ఎక్కడి సమస్యలు అక్కడే ఉంచుకుని రాష్ట్రంలో ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపేట గ్రామ శివారు ఎస్సీ కాలనీ ముందు ఓ రైతుకు చెందిన పంట చేనులో కట్టెకు కట్టిన విద్యుత్ తీగలు మొత్తం నిలబడితే తాకే పరిస్థితిలో కిందకి వేలాడుతుండగా స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మొత్తం విద్యుత్ స్తంభాలు, తీగల సమస్యలు ఇలాగే ఉన్నాయని అన్నారు. విద్యుత్ అధికారుల మూలంగా రేగొండ మండలంలో ఓ రైతు మృత్యువాత పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉండగా దశాబ్ది ఉత్సావాలు ఏలా నిర్వహిస్తున్నారని వాపోయారు.

ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

దేశ, రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని జూకల్‌లోని బీఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండ ల ముఖ్య కార్యకర్తల సమావేశం తిరుపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మొగుళ్లపల్లి: కర్ణాటక ఎన్నికల ఫలితాలే తెలంగాణలోనూ రిపీట్ అవుతాయని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీని ప్రకటించారు. మండల ప్రెసిడెంట్‌గా ఆకుతోట కుమారస్వామి ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మల్లూరులో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మంగపేట: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జేడీ సరోజినిదేవి అన్నారు. 2023–2024 విద్యాసంవత్సరంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండలంలోని మంగపేట, మల్లూరు గ్రామాల్లో ఇన్‌చార్జ్ ఎంఈఓ లకావత్ రాజేష్‌కుమార్ చేపట్టగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరోజినిదేవి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్య, సౌకర్యాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. సంబంధిత అధికారులు ప్రతీ రోజు సమయ పాలన పాటిస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజు వారిగా బడిబాటలో నమోదైన విద్యార్థుల సంఖ్యను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఇదే క్రమంలో మల్లూరులో ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. అనంతరం జిల్లా ప్లానింగ్ అధికారి రాజు మాట్లాడుతూ.. విలేజ్ ఎడ్యుకేషనల్ రిజిస్టర్‌లో ప్రతీ ఉపాధ్యాయుడు విద్యార్థుల వాస్తవిక సంఖ్యను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లూరు జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం భద్రయ్య, మంగపేట హెచ్‌ఎం మేనక, ఐఈ కోఆర్డినేటర్ సాంబయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రఘు, సురేందర్, సారంగపాణి, శివకుమార్, సతీష్‌కుమార్, మాధురి, పద్మావతి, మనీషా తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పాడుపడాలని అంబేద్కర్ వాది, సామాజిక వాదుడు వావిలాల స్వామి పిలుపునిచ్చారు. మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్సై శ్రావన్‌తో కలిసి గ్రామంలోని నాల్గో వార్డులో బడి బాట కార్యక్రమం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు తిప్పన బోయిన రామకృష్ణ, పల్లె నాగరాజు, అంబేద్కర్ వాదులు వావిలాల పోషయ్య, కొమురయ్య, చందరరావు, స్వేరోస్ నాయకులు రవితేజ, మామిడి రాజు, వావిలాల కిషోర్, సతీష్ పాల్గొన్నారు.

పప్కాపురంలో..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ సమ్మక్క, వైస్ చైర్మన్ రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని పప్కాపురం గ్రామంలో బడిబాట కార్యక్రమం చేపట్టి ఇంటింటి సర్వే చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై రూపొందించిన కరపత్రాలు కొమురం భీం నగర్, పప్కాపురం గ్రామస్తులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సర్వర్ అహ్మద్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ) శ్రీధర్ నాయక్, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయురాలు సబిహ అమతూర్ రెహమాన్, అంగన్‌వాడీ టీచర్ లలిత కుమారి, విద్యార్థులు, కొమరం భీమ్ నగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

లంబాడీతండాలో..

మండలంలోని లంబాడీతండాలో ప్రధానోపాధ్యాయుడు పర్వతాల సతీష్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్య, మౌళిక సౌకర్యాలుపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 5 సంవత్సరాలు నిండిన బాలబాలికలను తమ పాఠశాలలో చేర్పించుకున్నట్లు తెలిపారు.



ఏటూరునాగారం: కొమురం భీం నగర్‌లో..



ఏటూరునాగారం: లంబాడీతండాలో..



ఏటూరునాగారం: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వావిలాల స్వామి, పోషయ్య

పోషకాహారంతోనే ఆరోగ్యం



సీమంతాలు చేస్తున్న అధికారులు

వాజేడు: గర్భిణులు పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని ఐసీడీఎస్ అధికారులు అన్నారు. మండల పరిధిలోని ఇప్పగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సామూహిక సీమంతాలను నిర్వహించారు. కాన్పు జరిగే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఆహారపు అలవాట్లను వివరించారు.

‘ఉపాధి’ని సద్వినియోగం చేసుకోవాలి



పనులను పరిశీలిస్తున్న హరీశ్

మల్హర్: మండలంలోని జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ గిరి హరీశ్ అన్నారు. తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో పెంజెరువులో చేపడుతున్న ఫిష్ బ్రీడింగ్ పనులను హరీశ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిష్ బ్రీడింగ్ కొలతల గూరించి కూలీలకు వివరించారు. ఫిష్ బ్రీడింగ్ తీయడం వలన చేపల పెంపకానికి అనుకూలంగా ఉంటుందని వివరించారు. చెరవు మట్టిని రైతులు పొలాలకు వేసుకుంటే పంట దిగుబడి అధికంగా వస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, మేట్స్ సంధ్యారాణి, సదయ్య, కూలీలు ఉన్నారు.

చేయూత



ఆర్థికసాయం చేస్తున్న సభ్యులు

కాటారం: మండలంలోని గుమ్మాళ్లపల్లికి చెందిన మొలంగిరి కిష్టయ్య, మల్లక్క దంపతులు నిరుపేదలు. కిష్టయ్యకు కంటి చూపు సరిగా లేకపోవడంతో పాటు మల్లక్క షుగర్ వ్యాధితో అనారోగ్యం పాలైంది. కాగా వారి కూతురు వనిత కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోశిస్తూ వస్తుంది. ఈ నెల 7న వనిత వివాహం కుదిర్చారు. నిరుపేదలైన కిష్టయ్య మల్లక్క దంపతులకు వనిత వివాహం భారంగా మారి ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు కిష్టయ్య రూ.10వేల ఆర్థిక సాయం ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జ్ పోచన్న, సభ్యులు బొగ్గుల నాగరాజ్, సంపత్, రాజు, మల్లికార్జున్, మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు గైని రమేశ్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్, పాడి రాజయ్య పాల్గొన్నారు.